RNI NO : APTEL/2022/82921. TGTEL/26/A3256

# మహాన్ న్యూస్

నిజం మా నైజం

తెలుగు దిన పత్రిక

శుక్రవారం 18 సెప్టెంబర్ 2026 | ఎడిటర్ : ఈధ సుజాత | సంపుటి : 12 | సంచిక : 374 | పేజీలు : 8 | వెల : 4/-

Circulated by Hyderabad, Khammam, Medak, Sangareddy, Siddipet, Nalgonda Ananthapur, Kadapa, Chittor, Vishakapatanam

## విలేకరులు కావలెను

ప్రజా గళాన్ని బలంగా వినిపిస్తూ.. అవినీతిపై సమరాన్ని సాగిస్తున్న మహాన్ న్యూస్ తెలుగు దినపత్రికలో పనిచేయుటకు అనుభవం, ఆసక్తి గల వారికి అవకాశం కలదు. అన్ని జిల్లాలు, డివిజన్లు, మున్సిపల్ మరియు మండల కేంద్రాల్లో విలేకరులు కావలెను.

ఆసక్తి కలిగినవారు సంప్రదించగలరు

సెల్ : 76740 77551

## పోరాట స్ఫూర్తితో
# ఆధునిక తెలంగాణ

- ప్రపంచం గర్వించే రాష్ట్రంగా తీర్చిదిద్దుకుందాం
- అమరుల త్యాగాలతో రాష్ట్రాన్ని సాధించుకున్నాం
- ఆ చరిత్ర, ఉద్యమాల ఫలాలు ప్రజల్లో కనిపించాలి
- రైతుకు భరోసా ఉండాలి.. మహిళలు ఆర్థికంగా ఎదగాలి
- పేద బిడ్డకు మంచి చదువు, మంచి వైద్యం అందాలి
- యువతకు ప్రపంచంతో పోటీ పడే అవకాశాలు రావాలి
- నిజాం పాలనలో పలు రంగాల్లో హైదరాబాద్ పురోగతి
- ప్రజా పాలన దినోత్సవాల్లో ముఖ్యమంత్రి ప్రసంగం





హైదరాబాద్

అభివృద్ధి, సంక్షేమంతోపాటు ఆత్మగౌరవం, స్వేచ్ఛ, సమానత్వం, సామాజిక న్యాయం ప్రజా పాలనకు పునాదులని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. 'సెప్టెంబర్ 17 మనకు గతాన్ని మాత్రమే గుర్తు చేసే రోజు కాదు. మన బాధ్యతను కూడా గుర్తు చేసే రోజు. నిజాం రాచరిక పాలన నుంచి ప్రజాస్వామ్య పాలనకు మార్గం తెరుచుకున్న చారిత్రక ఘట్టం. సకల జనుల ఉద్యమం, ఎన్నో పోరాటాలు, అమరుల త్యాగాలతో ప్రత్యేక తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకున్నాం. ఇప్పుడు ఆ చరిత్ర, ఆ ఉద్యమాల ఫలాలు ప్రజల జీవితాల్లో కనిపించాలి. రైతుకు భరోసా ఉండాలి. మహిళలు ఆర్థికంగా ఎదగాలి. అట్టడుగు వర్గాలకు న్యాయం జరగాలి. పేద బిడ్డకు మంచి చదువు, మంచి వైద్యం అందాలి. యువతకు ప్రపంచంతో పోటీ పడే అవకాశాలు రావాలి. అభివృద్ధి రాష్ట్రంలోని ప్రతి ప్రాంతానికీ చేరాలి. చరిత్రను మరిచిపోం. చరిత్ర దగ్గరే ఆగిపోం. ఆ పోరాట స్ఫూర్తితో ఆధునిక తెలంగాణను నిర్మించుకుందాం. నాలుగు కోట్ల తెలంగాణ ప్రజల భాగస్వామ్యంతో... తెలంగాణను ప్రపంచం గర్వించే రాష్ట్రంగా తీర్చిదిద్దుకుందాం'అని అన్నారు. నాంపల్లిలోని పబ్లిక్ గార్డెన్స్‌లో గురువారం జరిగిన ప్రజా పాలన దినోత్సవాల్లో ముఖ్యమంత్రి మువ్వన్నెల జెండా ఎగురవేశారు. తెలంగాణ ప్రజల స్వేచ్ఛ, ఆత్మగౌరవం, హక్కుల కోసం పోరాడిన యోధులందరికీ ఆయన ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం మాట్లాడుతూ తరతరాల అణిచివేత, దోపిడీ, భూస్వామ్య, పెత్తందారీ విధానాలపై ధిక్కార - మిగతా 3లో



## సెమీకండక్టర్ గ్లోబల్ హబ్‌గా భారత్

- ఆవిష్కరణలు, పెట్టుబడులకు కొత్త అవకాశాలు
- వేగంగా పెరుగుతున్న మౌలిక వసతులతో లాజిస్టిక్స్, తయారీ రంగాలకు కొత్త బలంగా మారింది
- భారత్‌లో తయారవుతున్న చిప్‌లు దేశంతో పాటు ప్రపంచ మార్కెట్లకు చేరుతున్నాయి



## దేశ అభివృద్ధి అజెండాలో జాతీయ భద్రత చాలా కీలకం

- ఉగ్రవాదం విషయంలో భారత్ ఇక కేవలం ఖండనలకే పరిమితం కాదు- దీటుగా బదులిస్తోంది
- దేశ భద్రత, సరిహద్దు సవాళ్ల విషయంలో కీలక వ్యాఖ్యలు చేసిన కేంద్ర హోం మంత్రి అమిత్ షా
- జాతీయ భద్రతా సవాళ్లకు సంబంధించి ఇకపై భారత్ కేవలం దౌత్యపరమైన ఖండనలకే పరిమితం కాదని వెల్లడి
- దేశ చరిత్రలో అత్యధిక కాలం ప్రధానిగా సేవలందించిన మోదీ నాయకత్వం నిజంగా చరిత్రాత్మకం

## 140 కోట్ల మంది ప్రజల ఇంధన భద్రతకు కట్టుబడి ఉన్నాం

- అమెరికా ఆంక్షల బిల్లు ఆమోదంపై భారత్
- రష్యాపై ఆంక్షల బిల్లుకు ఆమోదంపై స్పందించిన భారత్
- ఆ బిల్లు గురించి తమకు అవగాహన ఉందన్న కేంద్ర విదేశాంగ శాఖ




## నాటి అసంఖ్యాక సవాళ్లకు
# హైదరాబాద్ చరిత్ర ప్రతిబింబం

- ఇదో రాజనీతిజ్ఞత, ధైర్యం, త్యాగాల గాథ
- దేశ స్వాతంత్ర్యోద్యమంలో ఓ కీలక ఘట్టానికి ముగింపు
- ప్రజా ఉద్యమంలో విద్యార్థులు, మేధావులు, సామాన్య పౌరుల భాగస్వామ్యం
- జాతీయ సమగ్రతకు బాటలు వేయాల్సిన ఆవశ్యకతను ఈ ఘట్టం గుర్తుచేస్తుంది
- హైదరాబాద్ విమోచన దినోత్సవంలో ఉప రాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్




హైదరాబాద్

విభిన్న రాజకీయ పరిస్థితుల నడుమ ఎన్నో సంఘర్షణలకు గురైన ప్రజలను ఏకతాటి పైకి తేవడంలో ఒక నవ స్వతంత్ర దేశం ఎదుర్కొన్న అసంఖ్యాక సవాళ్లను హైదరాబాద్ చరిత్ర ప్రతిబింబిస్తుందని ఉపరాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్ చెప్పారు. ఈ పరిణామాలను రాజనీతిజ్ఞత, ధైర్యం, త్యాగాల గాథగా ఆయన అభివర్ణించారు. ప్రతి పౌరుడికీ సమాన స్థాయినిచ్చే రాజ్యాంగబద్ధ ప్రజాస్వామ్య సౌధం నిర్మించే దిశగా నిరంతర, బృహత్తర ప్రక్రియ కొనసాగిందని అన్నారు. హైదరాబాద్ విమోచన నేపథ్యంలో సాగిన ప్రజా ఉద్యమాన్ని ఆయన కొనియాడారు. ఆనాడు విద్యార్థులు, మేధావులు, - మిగతా 3లో

## అటు కరవు, ఇటు వరదలు



- ఇంకిపోతున్న భూగర్భజలాలు
- ప్రపంచానికి నీటి గండం: డబ్ల్యూఎంఓ హెచ్చరిక
- భూమిపైన అన్ని ప్రధాన గ్లేసియర్స్ వేగంగా మంచును కోల్పోతున్నాయి
- ఐక్యరాజ్యసమితి డబ్ల్యూఎంఓ ఆందోళన
- కూడా అడుగంటిపోతున్నాయని స్పష్టం
- ఆసియా, ఆఫ్రికాల్లోనే పెను విపత్తులు సంభవిస్తున్నాయని హెచ్చరిక!

# డిసెంబర్ 30న తుది ఓటర్ల జాబితా



పట్టభద్రుల ఎన్నికల కోసం గతంలో ఓటున్న వారు కూడా కొత్తగా దరఖాస్తు చేసుకోవాలి

- గ్రాడ్యుయేట్స్ ఓట్ల నమోదు కోసం ఈనెల 20న ఈసీ పబ్లిక్ నోటీసు
- నవంబర్ 6 వరకు పట్టభద్రుల ఓటరు దరఖాస్తుల స్వీకరణ
- గత జాబితాలో ఓటున్న పట్టభద్రులు కూడా మళ్లీ కొత్తగా ఫారం 8 సమర్పించాల్సిందే

హైదరాబాద్

రాష్ట్రంలో రెండు గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ స్థానాల్లో ఎన్నికలకు ఈసీ కసరత్తు చేపట్టింది. మహబూబ్‌నగర్–హైదరాబాద్–రంగారెడ్డితో పాటు వరంగల్–ఖమ్మం–నల్గొండ పట్టభద్రుల నియోజకవర్గాల్లో ఓటర్ల జాబితా తయారీకి షెడ్యూలు ప్రకటించింది. ఎమ్మెల్సీలు వాణిదేవి, తీన్మార్ మల్లన్న పదవీకాలం మార్చితో ముగియనుండటంతో ఆ స్థానాల్లో ఎన్నికలు నిర్వహించేందుకు కొత్తగా ఓటర్ల జాబితా తయారు చేయనున్నారు. ఈనెల 28న పట్టభద్రుల ఓట్ల నమోదు కోసం ఎన్నికల కమిషన్ పబ్లిక్ నోటీసు ఇవ్వనుంది. నవంబరు 6 వరకు ఓటు నమోదు కోసం పట్టభద్రుల నుంచి ఫారం 8 దరఖాస్తులు స్వీకరిస్తారు. నవంబరు 25న రెండు నియోజకవర్గాల్లో ముసాయిదా ఓటరు జాబితా ప్రచురిస్తారు. నవంబరు 25 నుంచి డిసెంబరు 10 వరకు ముసాయిదా జాబితాపై అభ్యంతరాలు, క్లెయిమ్‌లను స్వీకరిస్తారు. డిసెంబరు 30న పట్టభద్రుల ఓటర్ల తుది జాబితాను ఈసీ ప్రకటించనుంది. గత జాబితాలో ఓటున్న పట్టభద్రులు కూడా మళ్లీ కొత్తగా ఫారం 8 సమర్పించాల్సిందేనని ఎన్నికల కమిషన్ స్పష్టం - మిగతా 3లో

## మంత్రి పదవి కంటే పీసీసీ పదవే పెద్దది

- పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్
- తనను ఎవరూ మంత్రి పదవి తీసుకోమని ఎవరూ అడగలేదు
- 'వర్కింగ్ ప్రెసిడెంట్ లుగా నలుగురిని నియమిస్తాం
- ఎస్సీ ,ఎస్టీ ,మైనార్టీ, జనరల్ కేటగిరీలకే ప్రాధాన్యత
- తెలంగాణ ఇంచార్జ్ ఎవరినేది అధిష్టానం నిర్ణయం



మహాన్ న్యూస్

## తెలంగాణ విమోచన దినోత్సవం వేడుకలు

: సిఎస్ఆర్ క్యాంప్ కార్యాలయంలో జాతీయ జెండా ఆవిష్కరణ



**మహాన్ న్యూస్,?దుబ్బాక, సెప్టెంబరు 17:** తెలంగాణ విమోచన దినోత్సవం మరియు ప్రజాపాలన దినోత్సవాన్ని పురస్కరించుకుని దుబ్బాక పట్టణంతో పాటు సిఎస్ఆర్ క్యాంప్ కార్యాలయంలో జాతీయ జెండాను ఘనంగా ఆవిష్కరించారు. తెలంగాణ స్వాతంత్ర్య పోరాటంలో ప్రాణాలర్పించిన అమరుల త్యాగాలను స్మరించుకుంటూ ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ?ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు జాతీయ పతాకాన్ని ఎగురవేసి అమరులకు నివాళులర్పించారు. ఈ వేడుకల్లో కాంగ్రెస్ పార్టీ నాయకులు, మహిళా నాయకురాళ్లు, వివిధ సంస్థల చైర్మన్లు, మండల నాయకులు, టౌన్ ప్రెసిడెంట్, కౌన్సిలర్లు మరియు పార్టీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## రహదారికి ఇరువైపులా ముళ్లపొదల తొలగింపు

రహదారి మరమ్మతు పనులు చేపట్టిన ప్రజాప్రతినిధులు

వాహనదారుల ప్రయాణ సౌకర్యార్థం చర్యలు



**మహాన్ న్యూస్,దుబ్బాక,సెప్టెంబర్ 17:** దుబ్బాక మండల పరిధిలోని రగోతంపల్లి నుంచి ఆకారం వెళ్లే రహదారి ఇరువైపులా పెరిగిన పిచ్చిమొక్కలు, గడ్డిని తొలగించి రోడ్డు మరమ్మతు పనులను గురువారం గ్రామీణ పాలకవర్గం ఆధ్వర్యంలో చేపట్టారు. సర్పంచ్ పల్లవి నరేందర్ రెడ్డి, ఉపసర్పంచ్ శ్రీనివాస్ నేతృత్వంలో వార్డు సభ్యులు, పంచాయతీ సిబ్బంది కలిసి ఈ శ్రమదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ.. రోడ్డుకు ఇరువైపులా దట్టంగా పెరిగిన పిచ్చిమొక్కల వల్ల ఎదురుగా వచ్చే వాహనాలు కనిపించక వాహనదారులు, ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ప్రమాదాల నివారణకు, ప్రయాణం సురక్షితంగా సాగేందుకు ముందుజాగ్రత్త చర్యగా ఈ శుభ్రత, మరమ్మతు కార్యక్రమాలు చేపట్టినట్లు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శి, పాలకవర్గ సభ్యులు, వార్డు సభ్యులు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## చిత్రపటంలో శ్రీ కొలను హనుమంత రెడ్డి, మైసి గారి శ్రీనివాస్ కాంగ్రెస్.




సెప్టెంబర్ 17 విలేకరి కుర్ర రవీందర్ గౌడ్ మహాన్ న్యూస్. ఈరోజు విశ్వకర్మ జయంతి సందర్భంగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గం ఇన్చార్జి శ్రీ కొలను హనుమంత రెడ్డి, బహుదూర్ పల్లి మాజీ సర్పంచ్ శ్రీ మైసి గారి శ్రీనివాస్ కుత్బుల్లాపూర్ నియోజక వర్గం ప్రజలకు విశ్వకర్మ జయంతి శుభాకాంక్షలు తెలిపారు.

## కంచికచర్ల పట్టణంలో ఘనంగా ప్రధాని మోదీ జన్మదిన వేడుకలు.



ఎన్టీఆర్ జిల్లా నందిగామ మహాన్ న్యూస్ ఇంచార్జి నందిగామ నియోజకవర్గం కంచికచర్ల ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పుట్టినరోజు వేడుకలు కంచికచర్ల మండల భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు కాలవ మహేష్ బాబు అధ్వర్యంలో పార్టీ శ్రేణులు ఘనంగా నిర్వహించారుకేక్ కట్ చేసి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు కాలవ మహేష్ బాబు మాట్లాడుతూ: దేశ ప్రజల జీవితాల్లో వెలుగులు నింపుతూ 25 సంవత్సరాలు ప్రజాసేవను పూర్తి చేసుకున్న ప్రధానమంత్రి నరేంద్ర మోడీ గారికి దీర్ఘాయుష్షు ఆయు ఆరోగ్యాలు కలగాలని భగవంతున్ని ప్రార్థిస్తున్నాను.ప్రధానమంత్రి నరేంద్ర మోడీ జన్మదినం సందర్భంగా దేశవ్యాప్తంగా నెల రోజులపాటు సేవా సంకల్ప అభియాన్ పేరుతో సెప్టెంబర్ 17 నుంచి అక్టోబర్ 17 వరకు జరిగే సేవా కార్యక్రమాల్లో ప్రతి ఒక్కరూ పాల్గొనాలని పిలుపునిచ్చారు మండల అధ్యక్షులు కాలవ మహేష్ బాబు

## ఆహార భద్రత కార్డుల పంపిణీ.



**మహన్ న్యూస్ తెలుగు దినపత్రిక.తేది:**17-9-2026. కుబీర్ మండల ప్రతినిధి. నిర్మల్ జిల్లా కుబీర్ మండలంలోని ధార్ కుబీర్ గ్రామంలో కొత్త ఆహార భద్రత కార్డులను చౌక ధరల దుకాణం డీలర్ మొత్తం 235 కార్డులను పంపిణీ చేశారు.

## దుబ్బాకలో అంబరాన్నంటిన గణేష్ నవరాత్రి వేడుకలు

కత్తి కార్తిక ఫౌండేషన్ ఆధ్వర్యంలో నాల్గో రోజు ప్రత్యేక పూజలు

అన్నప్రసాద వితరణ చేసిన కత్తి కార్తిక, కౌన్సిలర్లు

చిన్నారుల సాంస్కృతిక ప్రదర్శనలతో మురిసిన ప్రాంగణం



**మహాన్ న్యూస్, దుబ్బాక,సెప్టెంబర్ 17:** దుబ్బాక పట్టణంలో కత్తి కార్తిక ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన శ్రీ సిద్ధి వినాయక స్వామివారి నవరాత్రి ఉత్సవాలు నాల్గో రోజు అత్యంత భక్తిశ్రద్ధలు, ఆధ్యాత్మిక ఉత్సాహం మధ్య ఘనంగా కొనసాగాయి. గురువారం వేకువజాము నుంచే గణపయ్యకు విశేష అభిషేకాలు, అలంకరణలు, శోడషోపచార పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ అధినేత్రి కత్తి కార్తిక గౌడ్ అక్క ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ వేడుకలకు విశిష్ట అతిథులుగా నాలుగో వార్డు కౌన్సిలర్ అధికం బాలకిషన్--సుగుణ దంపతులు, ఐదో వార్డు కౌన్సిలర్ కోలా నిరోషా--వెంకట్ స్వామి గౌడ్ విచ్చేసి స్వామివారిని దర్శించుకుని, తీర్థప్రసాదాలు స్వీకరించారు. అనంతరం ఫౌండేషన్ ఏర్పాటు చేసిన నిత్య అన్నదాన కార్యక్రమంలో అతిథులు పాల్గొని, భక్తులకు స్వయంగా అన్నప్రసాద వితరణ చేశారు. అలరించిన చిన్నారుల ఆటపాటలు: సాయంత్రం వేళ ఉత్సవ ప్రాంగణంలో నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు, చిన్నారుల ఆటపాటలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. చిన్నారులు ప్రదర్శించిన నృత్యాలు భక్తులను ఎంతగానో అలరించాయి. పట్టణం నుంచే కాకుండా చుట్టుపక్కల గ్రామాల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో తరలిరావడంతో దుబ్బాక ఆధ్యాత్మిక శోభతో విలసిల్లుతోంది.

## మోదీ పుట్టినరోజున అంగన్‌వాడీలకు ఘన సన్మానం




**మహాన్ న్యూస్,?దుబ్బాక, సెప్టెంబర్ 17:** ప్రధానమంత్రి నరేంద్ర మోదీ జన్మదిన పురస్కరించుకుని దుబ్బాక మున్సిపాలిటీ పరిధిలోని చెల్లాపూర్ వార్డులో అంగన్‌వాడీ టీచర్లను ఘనంగా సన్మానించారు. బుధవారం నిర్వహించిన ఈ కార్యక్రమంలో 2వ వార్డు కౌన్సిలర్ గంభీర్‌పూర్ కనకరాజు పాల్గొని, సేవా కార్యక్రమాల్లో విశేష కృషి చేస్తున్న అంగన్‌వాడీఉపాధ్యాయురాళ్లు సుజాత, కల్పన, పద్మలను శాలువాలతో సత్కరించారు.?ఈ సందర్భంగా కౌన్సిలర్ మాట్లాడుతూ.. దేశంలో చిన్నారులు, బాలింతల ఆరోగ్యం, సంక్షేమం కోసం అంగన్‌వాడీలు అందిస్తున్న సేవలు అభినందనీయమన్నారు. మోదీ పుట్టినరోజు వేళ సమాజ సేవకులకు గుర్తింపునివ్వడం సంతోషకరమని పేర్కొన్నారు. కార్యక్రమంలో పలువురు వార్డు నాయకులు, కాలనీవాసులు పాల్గొన్నారు.

## యూపీఐ చార్జీలను వెంటనే రద్దు చేయాలి.
## పి డి ఎస్ యు



**మహాన్ న్యూస్ తెలుగు దినపత్రిక** తేదీ :17-9-2026 నిర్మల్ జిల్లా ప్రతినిధి నల్లోల్లా లక్ష్మణ్. విద్యార్థులు, సామాన్య ప్రజలపై అదనపు భారాన్ని మోపొద్దు సింగారి వెంకటేష్ పి డి ఎస్ యు నిర్మల్ జిల్లా అధ్యక్షులు డిమాండ్...
నిర్మల్ జిల్లా కేంద్రం పి డి ఎస్ యు విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో ప్రెస్ ప్రకటన చేయడం జరిగింది ఈ సందర్భంగా దేశంలో డిజిటల్ చెల్లింపుల వినియోగం రోజురోజుకూ పెరుగుతున్న నేపథ్యంలో, యూపీఐ లావాదేవీలపై ఎలాంటి చార్జీలు విధించినా అది విద్యార్థులు, చిరు వ్యాపారులు, కార్మికులు, సామాన్య ప్రజలపై అదనపు ఆర్థిక భారంగా మారుతుంది. యూపీఐ చెల్లింపులు ప్రజల నిత్యజీవితంలో భాగంగా మారినందున, వాటిపై అదనపు చార్జీలు విధించే విధానాన్ని ప్రభుత్వం తక్షణమే ఉపసంహరించుకోవాలని పి డి ఎస్ యు విద్యార్థి సంఘం డిమాండ్ చేస్తోంది. ప్రజలకు సౌకర్యవంతమైన, అందుబాటులో ఉండే డిజిటల్ చెల్లింపు వ్యవస్థను కొనసాగించాలి.యూపీఐ సేవలను లాభార్జనకు కాకుండా ప్రజా ప్రయోజనానికి ఉపయోగించాలి. ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం పి డి ఎస్ యు డిమాండ్ చేస్తుంది లేనియెడల దేశవ్యాప్తంగా ఆందోళన చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించండి. మా డిమాండ్లు:. యూపీఐ లావాదేవీలపై చార్జీలను పూర్తిగా రద్దు చేయాలి. విద్యార్థులు, సామాన్య ప్రజలపై అదనపు ఆర్థిక భారాన్ని మోపకూడదు. డిజిటల్ చెల్లింపులను ప్రజలకు ఉచితంగా, సులభంగా అందుబాటులో ఉంచాలి. యూపీఐ చార్జీలకు వ్యతిరేకంగా ప్రజాభిప్రాయాన్ని ప్రభుత్వం పరిగణనలోకి తీసుకోవాలి. యూపీఐ చార్జీలు రద్దు చేయాలి! విద్యార్థులు- ప్రజలపై అధిక భారాన్ని తగ్గించాలి. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు పి.రాజ్,కార్తీక్ జిల్లా నాయకులు రాహుల్, తదితరులు పాల్గొన్నారు.

## ధార్ కుబీర్ గ్రామపంచాయితీలో ప్రజా పాలన దినోత్సవం.




మహాన్ న్యూస్ తెలుగు దినపత్రిక తేది:17-9-2026. కుబీర్ మండల ప్రతినిధి మచ్చల మధు. నిర్మల్ జిల్లా కుబీర్ మండలంలోని ధార్ కుబీర్ గ్రామ పంచాయతీలో సర్పంచ్ టి.మారుతి, గ్రామ పంచాయతీ కార్యదర్శి విజయ లక్ష్మి జాతీయ జెండాను ఆవిష్కరించి గౌరవ వందనం సమర్పించారు.ఈ సంధర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా పోరాడిన ఎందరో స్వాతంత్ర్య సమరయోధుల త్యాగ ఫలితమే మనం ఈరోజు జరుపుకుంటున్న తెలంగాణ విమోచన దినం అని కొనియాడారు.ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి, సర్పంచ్,ఉపసర్పంచ్, వార్డు మెంబర్లు, ఆశా వర్కర్, గ్రామస్తులు, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## కుబీర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో తెలంగాణ విమోచన దినోత్సవం.




మహాన్ న్యూస్ తెలుగు దినపత్రిక. తేది:17-9-2026. కుబీర్ మండల ప్రతినిధి మచ్చల మధు.నిర్మల్ జిల్లా కుబీర్ మండలంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో తెలంగాణ విమోచన దినం ఘనంగా జరుపుకున్నారు.ఈ సందర్భంగా డా. విజేష్ మాట్లాడుతూ ఆసుపత్రికి వచ్చిన రోగులకు సకాలంలో సమయ పాలన పాటిస్తు ప్రాథమిక చికిత్సలు అందించి వారి ఆరోగ్యం కోసం పాటు పడాలని సిబ్బందికి సూచించారు.ఈ సందర్భంగా ఆసుపత్రి సిబ్బంది,ఏ.ఎన్ ఎం లు ఆశావర్కర్లు పాల్గొన్నారు. జుఅం 3

## మేడ్చల్ జిల్లా కలెక్టర్ శ్రీ మనో చౌదరికి వినతి పత్రం సమర్పించిన కూన శ్రీశైలం గౌడ్(22/ఏ, నిషేధిత జాబితా నుంచి)..

**మహాను న్యూస్ సెప్టెంబర్ 17 మేడ్చల్ జిల్లా ప్రతినిధి కుర్ర రవీందర్ గౌడ్.** మేడ్చల్-- మల్కాజ్గిరి జిల్లా పరిధిలోని పద్మా నగర్, మారుతి నగర్ కాలనీలకు చెందిన ఇండ్ల స్థలాలను 22/ఏ ప్రో హే బిటేడ్ జాబితాలో చేర్చిన విషయాన్ని పరిష్కరించాలని కోరుతూ మాజీ ఎమ్మెల్యే శ్రీశైలం గౌడ్ గారి ఆధ్వర్యంలో కాలనీవాసులు జిల్లా కలెక్టర్ మనో చౌదరి గారిని కలెక్టర్ లోని వారి కార్యాలయంలో కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ 22/ఏ జాబితాలో చేర్చిన పద్మా నగర్ మారుతి నగర్ కాలనీల స్థలాలను పరిశీలించి న్యాయ పరంగా అర్హత కలిగిన స్థలాలను నిషేధిత జాబితాల నుంచి తొలగించి కాలనీ వాసులకు న్యాయం చేయాలని కలెక్టర్ ను కోరారు గత ప్రభుత్వ హయంలో 22/ఏ జాబితాలో చేర్చిన భూముల వివరాలను కూడా పరిశీలించి ఆరవత ఉన్న భూములను జాబితాల నుంచి తొలగించాలని కోరారు అదేవిధంగా గత బి ఆర్ ఎస్ ప్రభుత్వము 10 సంవత్సరాలలో అన్ని అనుమతులు అన్ని రకాల ఆధారాలు ఉన్నప్పటికీ కాలనీవాసుల ఇళ్ల స్థలాలను నిషేధిత జాబితాలో అక్రమ వసూళ్లకు పాల్పడ్డారని విమర్శించారు. నిన్న ముఖ్యమంత్రి సైతము అసెంబ్లీలో సానుకూలంగా ప్రకటన చేసి న్యాయమైన స్థలాలను వాటి జాబితాల నుండి తొలగించే అందుకు కృషి చేస్తానని చెప్పడంతో వారికి ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు తెలిపారు ఈ విషయంపై కలెక్టర్ మనో చౌదరి గారు సానుకూలంగా స్పందించి సంబంధిత ఆర్డిఓ-- ఎమ్మార్వో అధికారులకు ఆ స్థలాల వివరాలను పరిశీలించి అందించాలని ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు తది అనంతరము మాజీ ఎమ్మెల్యే శ్రీశైలం గౌడ్ కి కలెక్టర్ గారికి కాలనీ వెల్ఫేర్




అసోసియేషన్ సభ్యులు కృతజ్ఞతలు తెలియపరిచారు ఈ కార్యక్రమంలో పద్మా నగర్ మారుతి నగర్ కాలనీల సంక్షేమ సంఘాల సభ్యులు కాలనీవాసులు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

మహాన్ న్యూస్

# ఇవి రామస్వామి నాయకర్ గారి జయంతి సందర్భంగా అభినందనలు మరియు ఘన నివాళులు కర్నాటి మనోహర్

ఇవి రామస్వామి నాయకర్ గారి జయంతి సందర్భంగా అభినందనలు శుభాకాంక్షలు మరియు ఘన నివాళులర్పిస్తూ శ్రద్ధాంజలి ఘటిస్తూ కర్నాటి మనోహర్ మహేశ్వరం ఇవి రామస్వామి గారి జననము 17 సెప్టెంబర్ 18 79 రోజున పూర్వపు మద్రాసు ప్రెసిడెన్సి లోని ఈ రోడ్డు పట్టణంలో జన్మించినాడు ఈయన పేరుగా తండ్రై ఫిర్యాదుగా రామస్వామిగా ఈవిఆర్ గా కూడా ప్రసిద్ధులు 17 సెప్టెంబర్ 1879 రోజున ఈ రోడ్డు మద్రాసు రాష్ట్రం బ్రిటిష్ ఇండియా ప్రస్తుతం ఈ రోడ్డు జిల్లా తమిళనాడు భారతదేశం మరణము 24 డిసెంబర్ 1973 వయస్సు 94 సంవత్సరంలో మరణస్థలం వెల్లూరు తమిళనాడు భారతదేశం ఇతర పేర్లు మృతి ఉద్యమకారుడు రాజకీయ నాయకుడు ఉద్యమం స్వీయ గౌరవం ఉద్యమం ద్రవిడ జాతీయవాదం జీవిత భాగస్వామి నాగమ్మాయి మరణం 1933 మునియమ్మాయి 1948 973 ఈయన నాస్తికవాది సంఘసంస్కర్త తమిళనాడులో ఆత్మగౌరవ ఉద్యమం ద్రావిడ ఉద్యమ నిర్మాత దక్షిణ భారతీయులను రాక్షసులుగా వానరులుగా చిత్రీకరించిందంటూ రామాయణాన్ని రాముడిని ఈయన తీవ్రంగా విమర్శించినాడు 1904లో ఈయన కాశి లోని విశ్వనాధుని దర్శనర్థం వెళ్ళినప్పుడు అచ్చట జరిగిన అవమానంతో ఆయన నాస్తికుడిగా మారాడని చెప్తారు హేతువాదిగా మారి హిందూ మతాన్ని అందులోని కుల వ్యవస్థను అసహ్యించుకున్నాడు మరి ముఖ్యంగా బ్రాహ్మణ వర్గాన్ని ద్వేషించాడు వీడు పూర్వీకులు కర్ణాటక ప్రాంతానికి చెందిన కన్నడ బలిజలు ఈయన 1919 నుండి 1925 వరకు కాంగ్రెస్ పార్టీలో ఉండి దేశ స్వతంత్రం కొరకు పోరాడినాడు తదనంతరం కాలంలో ఈయన ఇతని అనుచరులు దేశ స్వాతంత్రం కన్నా సాంఘిక సమానత్వం కొరకు ఎక్కువగా పోరాడారు అన్ని కులాల వారికి సమానంగా దేవాలయాల ప్రవేశాన్ని ఉండాలని వాదించినాడు 1937 సంవత్సరంలో శివాజీ నేతృత్వంలోని మద్రాస్ ప్రెసిడెంట్ కాంగ్రెస్ ప్రభుత్వం హిందీ భాషను మద్రాస్ రాష్ట్ర పాఠశాలలో ప్రవేశ ప్రవేశపెట్టినప్పుడు పిరియర్ తన జస్టిస్ పార్టీ ఆధ్వర్యంలో హిందీ వ్యతిరేక ఉద్యమాన్ని పెద్ద ఎత్తున చేపట్టి చివరికి హిందీ బోధనను విరమించ చేశాడు తరువాత ఈయన పార్లమెంటరీ రాజకీయాల మీద విశ్వాసం కోల్పోయి జస్టిస్ పార్టీని డ్రావేటర్ కలగం అనే సామాజిక ఉద్యమ సమస్తగా మార్చాడు రాజకీయాల వైపు మొగ్గు చూపిన కొందరు అనుచరులు ఆయన నుండి విడిపోయి అన్నా దురై నాయకత్వంలో ద్రావిడ కలగం డిఎంకె అనే పేరుతో కొత్త పార్టీ ప్రారంభించారు ఆ తదుపరి 1969 లో అన్నా దురై మరణం తర్వాత కరుణానిధి నాయకత్వంలో విభేదించిన ఎంజీ రామచంద్రన్ డీఎంకే నుండి విడిపోయి అఖిలభారత అన్న ద్రావిడ మున్నేట్రకలకం ఈఐడీఎంకే అనే పార్టీతో మరో పేరు స్థాపించినాడు ఈ రెండు పార్టీలే అప్పటినుండి నేటి వరకు తమిళనాడు రాజకీయాలను శాసిస్తున్నాయి రామస్వామి 1973 డిసెంబర్ 24న కన్నుమూసినాడు జీవితం అతను ఈ రోడ్డు వెంకట రామస్వామి నాయక్ గా వన్ ఎయిట్ సెవెన్ నైన్ సెప్టెంబర్ 17న తమిళనాడులోని ఈ రోడ్డులో జన్మించినాడు అతని తండ్రి వెంకట నాయక్ చాలా సంపూర్ణమైన వ్యాపారాన్ని పద్యం నుండి వచ్చారు తల్లి చిన్నతి ముత్తు ఎమ్మార్ ఆయనకు కృష్ణస్వామి అనే అన్న కన్నమ్మ పొన్నుతోయి అని ఇద్దరు సోదరీమణులు ఉన్నారు తరువాత అతను పెరియార్ అని పిలవబడ్డాడు అంటే తమిళంలో గౌరవనీయుడు లేదా పెద్దవాడు అని అర్థం 1929లో చెంగల్పట్టు ఆత్మగౌరవ సమావేశంలో రామస్వామి తన పేరుతో ఉన్న కులం పేరును తొలగించి అందరి పేరుతో ఉన్న కులం పేరును తొలగించి ఆత్మగౌరవానికి ఒక ఉదాహరణగా నిలిచాడు రామస్వామికి మూడు ద్రావిడ భాషలైన తమిళం తెలుగు కన్నడ భాషలలో ప్రావీణ్యం ఉంది అతను ఐదో తరగతి వరకు మాత్రమే పాఠశాలలో చదువుకున్నాడు ఆ తరువాత చదువుపై అంతగా ఆసక్తి లేకపోవడంతో 12 ఏళ్ల నుండి తండ్రి వ్యాపారాన్ని ప్రారంభించినాడు తన తండ్రి ఆదిత్యంలో తడిసిన వైష్ణవ పండితుడు బోధనలు ఉపదేశాలు వినడానికి రామస్వామి అతని తండ్రి నియమించాడు దాని ప్రకారం అతను పండితుడు ఇచ్చిన సలహాలను చాలా ఆసక్తిగా విని తన హిందూ పురాణ సాహిత్యం బోధనలలో పురాతన కథలలో తలెత్తిన సందేహాలను ప్రశ్నించాడు ఈరోజు తలెత్తిన అభిప్రాయ పేదలే ఆ తర్వాత ఆర్య వ్యతిరేక హిందూ సిద్ధాంతాలకు దారితీసాయి పెద్దయ్యాక మూడు నమ్మకాలు నుండి మత గురువుల నుండి అమాయక ప్రజలను దోపిడీ చేయడానికి మతాన్ని తొలగించడం తన ప్రధాన కర్తవ్యం గా రామస్వామి భావించినాడు రామస్వామి కి 19 వయసులో అతని తల్లితండ్రులు అతనికి వివాహం నిశ్చయించినారు అతను చిన్నప్పుడు నుండి ప్రేమించిన 13 ఏళ్ల నాగమ్మను 18 98 రోజున వివాహం చేసుకున్నాడు నాగమ్మ తన భర్త విప్లవ కార్యక్రమంలో పూర్తిగా మునిగిపోయింది ఇద్దరు కలిసి ఎన్నో పోరాటాలలో పాల్గొన్నారు పెళ్లి అయిన రెండేళ్లకు బాలికకు జన్మను ఇచ్చింది ఐదు నెలలకి చిన్నారి మృతి చెందింది ఆ తర్వాత వారికి పిల్లలు లేరు నాగమ్మాయి 1933లో మరణించింది కెరియర్ తన రెండవ భార్య మనీ అమ్మ ని మనీ అమ్మాయి ఆర్ అని కూడా పిలవబడుతుంది 1948లో తన 70 ఏటా వివాహం చేసుకున్నాడు అప్పటికి ఆమె వయసు 32 సంవత్సరాలు వారి వివాహం ఆమెను చట్టబద్ధమైన వారసురాలిగా చేసింది 1973లో పెరియార్ మరణానంతరం ఆమె పదవి బాధ్యతలు స్వీకరించి మరణించేవరకు ద్రావిడ కజగం నాయకురాలిగా కొనసాగింది పెరియర్ స్వయంగా ఈ వివాహం చట్టాన్ని తృప్తి పరుస్తూ తన ఆస్తిని కాపాడుకోవడానికి చేసిన ఏర్పాటు అని స్వయంగా వివరించినప్పటికీ ఈ వివాహం వివాదాస్పదమైంది మనీ అమ్మాయి 1973లో పెరియార్ మరణానంతరం రామస్వామి పనిని కొనసాగించిన సామాజిక కార్యకర్త రాజకీయవేత ఈ వివాహం అన్నదురై కరుణానిధి వంటి నాయకులు తమ సొంత పార్టీని ఏర్పాటు చేసుకోవడానికి ఇంకా వారి రాజకీయ ఆశయాలను నేర్చుకోవడానికి మార్గం సుగుమమ్ము చేసిందని చెప్పబడింది కాశీ ప్రయాణం 1904లో పెరియార్ తన తండ్రి ఎంతో గౌరవించే బ్రాహ్మణుడు సోదరుని అరెస్ట్ చేసేందుకు కోర్టు అధికారులకు సహాయం చేశారు దీనికోసం అతని తండ్రి అతనిని ప్రజల ముందు కొట్టాడు దీంతో పెరియర్ కొన్ని రోజులు ఇంటి నుండి బయటకు వెళ్లాల్సి వచ్చింది దీంతో అక్కడక్కడ తిరుగుతూ రామస్వామి కాశీ విశ్వనాథ దర్శనం కోసం హిందువులను పవిత్ర స్థలంగా భావించే కాశీకి తీర్థయాత్రకు వెళ్లాడు అక్కడ అతను అమానవీయ పద్ధతులు భిక్షాటన గంగా నదిలో పేరుతున్న శవాలు బ్రాహ్మణుల దోపిడీని చూశాడు ఇంతలో కాశీలో జరిగిన ఒక సంఘటన అతని భవిష్యత్తు విప్లవాత్మక ఆలోచనలు కొలికెత్తించేది బ్రాహ్మ నేతలు నిధులు సమకూర్చిన అన్న సత్రంలో రామస్వామికి బ్రాహ్మ నేతలుగా ఆహారం నిరాకరించబడింది ఈ పరిస్థితికి అతను చాలా బాధపడ్డాడు అయితే ఆకలని అదుపు చేసుకోలేక బ్రాహ్మణుడిగా జంజం ధరించి బ్రాహ్మణులు గాని చెప్పుకొని లోపలి వెళ్లడానికి ప్రయత్నించారు కానీ హిందూ సంప్రదాయం ప్రకారం ఇంత పెద్ద మీసాలు ఏ బ్రాహ్మణునికి లేదని చూసి వేయడంతో అతని వీధిలో పడిపోయాడు మరో మార్గం లేకుండా వీరి చెత్తకుంటలో పడిన ఆకులను ఆకలి తీర్చుకున్నాడు బ్రాహ్మణేదరులు నిర్మించుకున్న అన్న సత్రంలో బ్రాహ్మణ ఇతరులకు భోజనం పెట్టేందుకు నిరాకరిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు ఆరోజు పవిత్ర కాశీలో హిందూ మతం యొక్క వివక్ష వారణ అసమానత భావాన్ని వ్యతిరేకించాలని ఉద్దేశం ఆయన మనసులో ఉంది ఫలితంగా అప్పటివరకు విశ్వాసిగా ఉన్న రామస్వామి కాశీ యాత్ర తర్వాత నాస్తికుడిగా మారిపోయాడు హిందుత్వం వ్యతిరేకించాలని నిర్ణయించుకున్నాడు అంతేకాక ఏ ఇతర మతాన్ని అంగీకరించలేదు తండ్రి మాటలతో విసుకు వచ్చింది ఇంటి నుంచి వెళ్లి పోయిన రామస్వామి తిరిగి ఇంటికి చేరుకున్నాడు రాజకీయ జీవితం రామస్వామి 1919లో తన వ్యాపారాన్ని విడిచిపెట్టి కాంగ్రెస్ పార్టీలో చేరారు చేరడానికి ముందు తాను నిర్వహించిన అన్ని ప్రభుత్వ పదవులకు రాజీనామా చేశాడు ఆయన గాంధీ ఖద్దరు దుస్తులు ధరించడమే కాదు ఇతరులను ధరించేలా చేశాడు నల్లాల దుకాణాలు మూసి వేయడాన్ని నిరసిస్తూ విదేశీ వస్త్రాలు విక్రయించే వ్యాపారులకు వ్యతిరేకంగా పికెట్లు నిర్వహించాడు గులాబ్ చెట్లు అనే మాత వ్యతిరేక నాస్తిక పాక్షిక రాజకీయ సమస్త స్థాపించినాడు పెరియర్ తమిళ సమాజంలో ప్రభలంగా ఉన్న కుల మనోభావాలను కూడా నమ్మకాలను వెలికించి వేయాలనుకున్నాడు కాబట్టి మూఢనమ్మకాలపై రాడేందుకు అతను ఉండాల చొక్కాను ఎంచుకున్నారు అంటరానితనాన్ని రూపుమాపేందుకు ఎంతో కృషి చేశాడు 1921లో ఈరోడ్ నల్లాల దుకాణం లో పాల్గొన్నందుకు రామస్వామి జైలు పాలయ్యాడు ఆయన సతీమణి నాగమ్మ అయ్యార్ ఆయన కుమార్తె తమకై సమ్మెలో పాల్గొన్నారు 1922 లో రామస్వామి తిరువూరు సమావేశంలో మద్రాసు ప్రెసి డటటన్సీ కాంగ్రెస్ కమిటీ





అధ్యక్షుడిగా ఎన్నికయ్యాడు ఆ తరువాత తిరుపూర్ లో జరిగిన సభలో ప్రభుత్వ ఉద్యోగాలు విద్యలో రిజర్వేషన్లు అమలు చేసేలా బ్రిటిష్ ప్రభుత్వంపై కాంగ్రెస్ పార్టీ ఒత్తిడి తేవాలని ఘాటుగా సూచించినాడు ఆనాటి కాంగ్రెస్ పార్టీ లో వర్గ పోరు వివక్ష కారణంగా ఆయన ప్రయత్నం విఫలమైంది 1925 లో కంచీలు జరిగిన ప్రాంతీయ కాంగ్రెస్ సమావేశంలో అంటరాని వారిని దేవాలయాల్లోకి అనుమతించాలని బరం మన ఇతరులను రిజర్వేషన్ కల్పించాలని తీర్మానాన్ని ప్రతిపాదించాడు అయితే కాంగ్రెస్ పార్టీకి చెందిన బ్రాహ్మణులు దీనిని వ్యతిరేకించారు రామస్వామి బ్రాహ్మణ సభ్యుల కులతత్వాన్ని ఖండించి కాంగ్రెస్ పార్టీని వీడారు కాంగ్రెస్ నుంచి బయటకు వచ్చిన రామస్వామి ద్రావిడ ప్రజల మోక్షం కోసం ఆత్మగౌరవ ఉద్యమం ప్రారంభించినాడు దైవిక మతాన్ని తీవ్రంగా విమర్శిస్తూ గొడ్డు సాంప్రదాయాలను వ్యతిరేకంగా పిలుపునివ్వాలని 1926 నుంచి తమిళనాడులో పలుచోట్ల మహాసభలు నిర్వహించి అవగాహన కల్పించినాడు మనస్ఫూర్తి రామాయణాన్ని తగలబెట్టినట్లు ప్రకటించాడు బ్రాహ్మణ రాజ్యాన్ని నిర్మూలించడమే నా ధ్యేయం అని ఉరుముంచాడు నైట్ 28లో రివోర్ట్ అనే ఆంగ్ల పత్రికను ప్రచురించినాడు 1999లో ఆత్మగౌరవ వివాహ వేడుకను ప్రారంభించి ఎలాంటి మంత్రాలు లేకుండానే మాతృభాషలో పెళ్లి చేసుకుంటానని కేవలం ఆడంబరంగా దండలు మారుస్తున్నట్లు ప్రకటించినాడు కులాంతర వివాహాలు వితంతు వివాహాలను ప్రోత్సహించినాడు పెరియార్ నైటు 29 నుండి 1932 వరకు విదేశాలకు వెళ్లి మలేషియా ఈజిప్ట్ టర్కీ రష్ రష్యా గ్రీసు జర్మనీ ఇంగ్లాండ్ స్పెయిన్ ఫ్రాన్స్ పోర్చుగల్ శ్రీలంక లను సందర్శించినాడు ఆయా దేశాల్లోని సామాజిక పరిస్థితులను ఆయన అధ్యయనం చేశాడు పెరియర్ సామాజిక ఆర్థిక సమస్యలపై మార్గంతో ఏకీభవించాడు అయితే ప్రైవేట్ యాజమాన్యాన్ని రద్దు చేయడం పెరియార్ కు ఆమోదయోగమైన కాదు 1937లో అప్పటి మద్రాస్ ప్రెసి డటటన్సి ముఖ్యమంత్రి సి రాజగోపాల చారి పాఠశాలల్లో హిందీని తప్పనిసరి చేశారు ఈ వైఖరిని తమిళ భాష సంస్కృతికపై దాడిగా కోరుకుంటూ పెరియార్ తీవ్ర ప్రచారాన్ని ప్రారంభించాడు సౌత్ ఇండియా వెల్ఫేర్ అసోసియేషన్ అనే రాజకీయ పార్టీని 1916 లో ప్రారంభించినాడు ఇది బ్రాహ్మణులకు వారి ఆర్థిక రాజకీయ ఆధిపత్యానికి వ్యతిరేకంగా ప్రారంభించబడింది ఈ పార్టీ తరువాత జస్టిస్ పార్టీగా పేరు మార్చబడింది ఇది బ్రాహ్మణ ఇతరుల సామాజిక న్యాయాన్ని పరిరక్షించడానికి వారి విద్యా ప్రభుత్వం అధికారంతో భాగస్వామ్యం మొదలైన వాటిని నొక్కి చెప్పడానికి సృష్టించబడింది మరణము రామస్వామి పెరియర్ 1973 డిసెంబర్ 24 రోజున 94 ఏటా మరణించినాడు ఈరోజు రామస్వామి గారి జయంతి సందర్భంగా వారికి అభినందనలు శుభాకాంక్షలు మరియు ఘన నివాళులర్పిస్తూ శ్రద్ధాంజలి ఘటిస్తూ సంతాపం ప్రకటిస్తూ కర్నాటి మనోదు మహేశ్వరం ప్రజా సేవకుడు బిసి ఉద్యమ నాయకుడు అఖిల భారతీయ చేనేత సమాఖ్య కోర్ కమిటీ సభ్యులు మరియు మహేశ్వరం నియోజకవర్గం భారత ఫ్యూచర్ సిటీ జేఏసీ గౌరవాధ్యక్షుడు మరియు బిసిఐఎఫ్ స్టేట్ కోఆర్డినేటర్ తెలంగాణ రాష్ట్రం 1996 న్యూఢిల్లీలో కేంద్ర మంత్రివర్యులు డాక్టర్ తంగా బాలు గారిచే శ్రమశక్తి అవార్డు గ్రహీత కర్నాటి మనోహర్ మహేశ్వరం మీ అందరివాడు మీ కర్నాటి సదా మీ సేవలో మీ కర్నాటి అలుపెరుగని యోధుడు అందరికీ సుపరిచితుడు మీ అందరి అభిమాన నాయకుడు మీ కర్నాటి

## నిర్మల్ జిల్లా సారంగాపూర్ మండలం సాయి నగర్ తండాలో బీసీ ఎస్సీ ఎస్టీ జేఏసీ మండల్ ఉపాధ్యక్షులు సుదర్ సింగ్ గారి

**మహాన్ న్యూస్ తెలుగు దినపత్రిక తేదీ :17-9-2026**
నిర్మల్ జిల్లా ప్రతినిధి నల్లోల్లా లక్ష్మణ్. నూతన గృహప్రవేశంలో పాల్గొన్న ఎంజెఎస్ కో ఆర్డినేటర్ బర్కుంట రాజన్న, జేఏసీ రాష్ట్ర కమిటీ సభ్యులు రామగిరి రవీందర్ జిల్లా అధ్యక్షులు యాటకారి సాయన్న ముదిరాజ్ జిల్లా ఉపాధ్యక్షులు అడ్వకేట్ గొడుగు గంగాధర్ సారంగాపూర్ మీడియా ఇన్చార్జి కుందూరు వినోద్ రమేష్ లు పాల్గొన్నారు.



## గౌరవ పెద్దలు భారత ప్రధాన మంత్రివర్యులు నరేంద్ర మోడీ గారి జన్మదినం సందర్భంగా అభినందనలు శుభాకాంక్షలు తెలుపుతూ కర్నాటి మనోహర్




ఈరోజు భారత ప్రధానమంత్రి గారు గౌరవ నరేంద్ర మోడీ గారి జన్మదిన సందర్భంగా వారికి అభినందనలు శుభాకాంక్షలు మరియు శుభాభివందనాలు పాదాభివందనాలు తెలుపుతూ కర్నాటి మనోహర్ మహేశ్వరం మోడీ మరియు నమో ఎక్కడికి దారి మళ్ళీ స్థాయి ఇతర ఉపయోగాల కోసం మోడీ అయోమయ నివృత్తి మరియు నమో అయోమయ నివృత్తి చూడండి 2019 చిత్రం కోసం పీఎం నరేంద్ర మోడీ చిత్రం చూడండి నరేంద్ర దామోదర దాస్ ముడి గారి జననము 17 సెప్టెంబర్ 1950 ఒక భారతీయ రాజకీయ నాయకుడు ఈయన 26 మే 2014 నుండి భారత దేశ ప్రధానమంత్రిగా పనిచేస్తున్నారు. మూడు 2001 నుండి 2014 వరకు గుజరాత్ ముఖ్యమంత్రిగా పనిచేశారు మరియు వారణాసి పార్లమెంట్ సభ్యుడు ఎంపీ ఈయన భారతీయ జనతా పార్టీ బిజెపి మరియు కుడిపక్ష హిందుత్వ పారా మిలటరీ స్వచ్ఛంద సంస్థ అయిన రాష్ట్ర స్వయంసేవక్ సంఘ్ ఆర్ఎస్ఎస్ సభ్యుడు ఈయన భారతదేశానికి మూడవ అత్యధిక కాలం పనిచేసిన ప్రధానమంత్రి మరియు భారత జాతీయ కాంగ్రెస్ వెలుపల అత్యధిక కాలం పనిచేసిన ప్రధానమంత్రి అధికారిక చిత్రం 2024 భారత ప్రధానమంత్రి ప్రస్తుతం పదవిలో ఉన్నారు 26 మే 2014న పదవీ బాధ్యతలు స్వీకరించినాడు లోక్సభ లో సభా నాయకుడు ప్రస్తుతం పదవిలో ఉన్నవారు 26 మే 2014న పదవీ బాధ్యతలను స్వీకరించినాడు లోక్సభ పార్లమెంటు సభ్యుడు ప్రస్తుత పదవిలో ఉన్నవారు ఐదు జూన్ 2014న పదవీ బాధ్యతలు స్వీకరించినాడు గుజరాత్ ముఖ్యమంత్రి పదవీకాలం ఏడు అక్టోబర్ 2001 నుండి 22 మే 2014 వరకు గుజరాత్ శాసనసభ సభ్యుడు పదవీకాలం 15 డిసెంబర్ 2002 నుండి 16 మే 2014 వరకు భారతీయ జనతా పార్టీ ప్రధాన కార్యదర్శి సంస్థాగత ఐదు జనవరి 1998 నుండి 7 అక్టోబర్ 2001 వరకు పదవిలో ఉన్నాడు వ్యక్తిగత వివరాలు పుట్టింది నరేంద్ర దామోదర్ దాస్ మోడీ 17 సెప్టెంబర్ 1950 రోజున ప్రస్తుత వయస్సు 75 సంవత్సరములు వాగ్దాగర్ బొంబాయి భారతదేశం పార్టీ భారతీయ జనతా పార్టీ 1985 నుండి జీవిత భాగస్వామి యశోద బెన్ మోడీ వివాహం 968 విడాకులు 1971 విద్య ఢిల్లీ విశ్వవిద్యాలయం బిఏ గుజరాత్ విశ్వవిద్యాలయం ఎంఈ అవార్డులు అవార్డులు మరియు గౌరవాలు జాబితా మోడీ నగర్లో పుట్టి పెరిగాడు అక్కడే తనం మాధ్యమిక విద్యను పూర్తి చేశారు ఎనిమిదేళ్ల వయసులో ఆయనకు ఆర్ఎస్ఎస్తో పరిచయం ఏర్పడింది 1971లో గుజరాత్ లో ఆ సంస్థలో పూర్తికాల కార్యకర్తగా చేరాడు 1985లో ఆర్ఎస్ఎస్ ద్వారా బిజెపికి పంపబడిన ఆయన పార్టీలో ఉన్నత స్థానాలకు ఎదిగి 1998లో ప్రధాన కార్యదర్శి అయ్యాడు మోడీ గుజరాత్ ముఖ్యమంత్రిగా నియమితులయ్యాడు మరియు ఆ వెంటనే శాసనసభకు ఎన్నికయ్యారు 2002 గుజరాత్ హింస ఖండాలు ఆయన పరిపాలన ప్రమేయం ఉందని భావిస్తారు ఈ ఘటనలో ఎక్కువగా ముస్లింలతో సహా 1000 మంది కి పైగా చంపబడ్డారు ఇంకా చాలా మంది అత్యాచారానికి గురయ్యారు లేదా అంగవైకల్యానికి లోనయ్యారు సుప్రీంకోర్టు ఆదేశించిన ఒక విచారణలో మోడీపై అభియోగాలు మోపడానికి ఎటువంటి ఆధారాలు లభించలేదు ముఖ్యమంత్రిగా ఆయన విధానాలు ఆర్థిక అభివృద్ధి వ్యాపారం పలు పెట్టుబడులను ప్రోత్సహించినాడు ప్రశంసలు అందుకున్నప్పటికీ రాష్ట్రంలో ఆరోగ్యం పేదరికం మరియు విద్య సూచికలను ఘననీయంగా మెరుగుపరచడంలో విఫలమైనందుకు ఆయన పరిపాలన విమర్శలకు గురైంది 2014 భారత్ సార్వత్రిక ఎన్నికలలో మోడీ నాయకత్వంలో బిజెపి పార్లమెంటరీ మెజారిటీని సాధించింది 1984 తర్వాత ఒక పార్టీకి ఇదే మొదటిసారి ఆయన పరిపాలన ప్రత్యక్ష విదేశీ పెట్టుబడులను పెంచింది మరియు ఆరోగ్యం సంరక్షణ విద్య మరియు సామాజిక సంక్షేమంపై ఖర్చును తగ్గించండి మూటి ఒక ఉన్నత స్థాయి పారిశుద్ధ ప్రచారానికి ప్రారంభించాడు వస్తు సేవల పన్నును ప్రవేశపెట్టారు మరియు పర్యావరణ కార్మిక చట్టాలను బలహీనపరిచారు లేదా రద్దు చేశారు 2016లో ఆయన కరెన్సీ నోట్ల రద్దు వివాదాస్పరమైనది పాకిస్తాన్లోని ఒక ఉగ్రవాద శిబిరంపై 2019లో జరిగిన వైవాహిక దాడి ముఖ్యమైన లక్ష్యాలను సేదించడంలో విఫలమైనప్పటికీ జాతీయవాద ఆకర్షణను పొందింది 2019లో రెండవసారి గెలిచిన తర్వాత మోడీ ప్రభుత్వం జము మరియు కాశ్మీర్ ప్రత్యేక హోదాను రద్దు చేసింది అదే సంవత్సరం పౌరసత్వ సవరణ చట్టాన్ని ప్రవేశపెట్టింది ఇది విస్తృత నిరసనలకు దారితీసింది మరియు 2020 ఢిల్లీ అల్లాలను ప్రేరేపించింది మూకలు ముస్లింలను లక్ష్యంగా చేసుకున్నారు మూడు వివాదాస్పద వ్యవసాయ చట్టాలు రైతులచే విస్తృత నిరసనలకు దారితీసాయి చివరకు వాటిని రద్దు చేయడానికి కారణమయ్యారు ప్రపంచ ఆరోగ్య సంస్థ డబ్ల్యూహెచ్ఓ ప్రకారం 4.7 మిలియన్ల మంది భారతీయులకు బలిగొన్న కోవిడ్-19 మహమ్మారికి భారతదేశం యొక్క ప్రతిస్పందన మోడీ పర్యవేక్షించి అన్నారు సార్వత్రిక ఎన్నికలలో బిజెపి పార్లమెంటు దిగువసభలో తన మెజారిటీని కోల్పోయి సంకీర్ణ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసింది మూడు మూడవ పదవీకాలంలో పహల్గాంలో జరిగిన ఉగ్రవాద దాడి పాకిస్తాన్తో సైనిక ఘర్షణకు దారితీసింది ఇది కాల్పుల విడమనకు కారణం అయింది మోడీ పదవీకాలంలో భారతదేశం ప్రజాస్వామ్య తిరోగమాన్ని అంటే ప్రజాస్వామ్య సంస్థలు వ్యక్తిగత హక్కులు మరియు భావ ప్రకటన స్వేచ్ఛ బలహీన పడడానికి చవిచూసింది ప్రధానమంత్రిగా ఆయన నిలకడగా అధిక ఆమోద రేటింగ్లను పొందాడు మోడీ కుడిపక్ష రాజకీయాల వైపు రాజకీయం పునరేకికరణను రూపొందిస్తున్నారని వర్ణించబడింది ఆయన హిందూ జాతీయ వాద విశ్వశాలు మరియు గుజరాత్ హింసకాండ ను నిర్వహించిన తీరు కారణంగా దేశీయంగా మరియు అంతర్జాతీయంగా వివాదాస్పద వ్యక్తిగా మిగిలిపోయారు ఇది మెజార్టీ వాద వారి బహిష్కరణ సామాజిక ఎజెండాకు సాక్ష్యాలుగా ఉదాహరించబడ్డాయి ఈరోజు గౌరవ భారత దేశ ప్రధానమంత్రి గారు నరేంద్ర మోడీ గారి జన్మదిన సందర్భంగా వారికి అభినందనలు శుభాకాంక్షలు శుభాభివందనాలు మరియు పాదాభివందనాలు తెలుపుతూ కర్ణాటక మనోహర్ మహేశ్వరం ప్రజా సేవకుడు బీసీ ఉద్యమ నాయకుడు అఖిల భారతీయ చేనేత సమాఖ్య కోర్ కమిటీ సభ్యులు మరియు మహేశ్వరం నియోజకవర్గం భారత ఫ్యూచర్ సిటీ జేఏసీ గౌరవ అధ్యక్షుడు మరియు బీసీఐఎఫ్ స్టేట్ కోఆర్డినేటర్ తెలంగాణ రాష్ట్రం మరియు 1996 న్యూఢిల్లీలో కేంద్ర మంత్రివర్యులు డాక్టర్ సంఘ బాబు గారిచే శ్రమ శక్తి రావా గ్రహీత కర్నాటి మనోహర్ మహేశ్వరం మీ అందరివాడు మీ కర్నాటి సదా మీ సేవలో మీ కరుణాని అలుపెరుగని యువకుడు బీసీ ఉద్యమ నాయకుడు అందరికీ సుపరిచితుడు మీ అందరి అభిమాన నాయకుడు మీ కర్నాటి

EDITED, PRINTED PUBLISHED AND OWNED BY EDA. SUJATHA, PRINTED AT, H. No. 4-24,Kollapadakal, Maheswaram mandal. Rangareddy district. Telangana. 509325.
PUBLISHED AT H. No. 4-24,Kollapadakal, Maheswaram mandal. Rangareddy district. Telangana. 509325. EDITOR : EDA. SUJATHA RNI NO : APTEL/2022/82921, CELL NO: 76740 77551